ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 19 జూలై 2025






# పేదోళ్ల కల సాకారం చేయడమే లక్ష్యం

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**యాదగిరిగుట్టలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయిలయ్య**



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** రాష్ట్రంలో పేదోళ్ల కష్టాలు తీర్చి సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన రేషన్ కార్డుల(ఫుడ్ సెక్యూరిటీ కార్డులు)కు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డితో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డుల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ తన ఆస్తులను పెంచుకుని పేదలను మరింత పేదరికంలోకి నెట్టారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా కేసీఆర్ అప్రతిష్ట మూటగట్టుకున్నారని, డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేదప్రజల ఆశలను అడియాశలు చేశారని దుయ్యబట్టారు. కేసీఆర్ కు పదేళ్లయినా సాధ్యం గానీ రేషన్ కార్డుల మంజూరును సీఎం రేవంత్ రెడ్డి కేవలం 18 నెలల్లోనే సాధ్యం చేసి చూపించారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులపై ఉచిత సన్నబియ్యం పంపిణీతో పేదప్రజల కలలను సాకారం చేశామని చెప్పారు. మరోవైపు మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో ప్రత్యేక లోన్లు ఇస్తూ వ్యాపారంలో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే.. మరోవైపు అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్ళలో అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ తనదైన శైలిలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతుంటే.. బీఆర్ఎస్ నాయకులకు వెన్నులో వణుకు మొదలైందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్ళి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా క్యాడర్ పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్యా మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ భరత్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ఎరుకల సుధ, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, తహశీల్దార్ గణేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, మండల నాయకుడు హేమేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, పలు మండలాల కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకుని గృహప్రవేశాలు నిర్వహించుకోవాలని యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. శుక్రవారం మోటకొండూర్ మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుక, మట్టి కొరత లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ లబ్ధిదారులు ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. స్లాబ్ లెవల్ పూర్తి చేసుకున్న ఇండ్లకు ఫినిషింగ్ పనులు కంప్లీట్ చేసుకుంటే వెంటనే డబ్బులు అకౌంట్లలో జమ చేస్తామని చెప్పారు.

**జ్యోతిబా ఫూలే రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్**

మోటకొండూర్ మండల కేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిబా ఫూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని, మెనూ ప్రకారం రుచికరమైన ఫుడ్ అందిస్తున్నారా.? అని విద్యార్థినులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్కూల్ లో స్టూడెంట్స్ ఎంతమంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ తో ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు క్వాలిటీ ఫుడ్ అందించాలని, స్టూడెంట్స్ కు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఆదేశించారు. డల్ స్టూడెంట్స్ పట్ల స్పెషల్ ఫోకస్ పెట్టాలని, స్పెషల్ క్లాసులు నిర్వహించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా టీచర్లు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగదివ్య, ఎంపీవో చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# జనగామలో ప్రభుత్వ భూములను కాపాడండి

**జిల్లా కలెక్టర్ ని కలిసిన సిపిఎం నాయకులు**

**జనగామ, జులై 18: (రోమింగ్ న్యూస్) :** జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని కాపాడుతూ అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాలని జనగామ సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు వారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కలిసి పలు విషయాలను ఆయన దృష్టికి తెచ్చారు. జనగామ పట్టణంలోని 301, 302 హైదరాబాదు రోడ్డు న గల సర్వే నెంబర్లలోని భూమి మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని, అలాగే 394, 396 సర్వే నెంబర్లలో ఉన్న చెరువు శిఖం భూమి, ఆ పక్కనే మరో 24 గుంటల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అక్రమార్కులు కొంతమంది తప్పుడు పద్ధతులలో ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. గతంలో కొంతమంది అమ్ముకున్నారని కాబట్టి అట్టి భూమిని సమగ్రంగా విచారణ చేసి ప్రభుత్వం తిరిగి స్వాధీన పరుచుకుని ప్రజల అవసరాలకు ఉపయోగించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే జనగామ పట్టణంలోని చెరువు శిఖం కుంటలకు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ ఫిక్స్ చేసి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూములు కాపాడాలని జిల్లా కలెక్టర్ ను కోరుతూ మెమోరాండం సమర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి జోగు ప్రకాష్ సుంచు విజేందర్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం తదితరులు పాల్గొన్నారు. మరోవైపు జనగామ జిల్లాను దేశంలోనే అభ్యాసన సామర్థ్యం నివేదికలలో 50వ స్థానంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఎంతగానో కృషి చేశారంటూ వారు ఆయనను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. విద్యాశాఖ అధికారులను ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రోత్సహించడం వల్ల అందరూ కలిసి సమిష్టి కృషి చేస్తూ జనగామ జిల్లాకు దేశంలోనే 50వ స్థానంలో నిలిపి గుర్తింపు వచ్చేలా కృషి చేయడం పట్ల వారు అభినందనలు తెలిపారు.

# జనగామలో అవి రోడ్లా ? చెరువులా?

**చిన్న వర్షానికి చెరువులను తలపిస్తున్న రోడ్లు...**

జనగామ, జూలై 18: (రోమింగ్ న్యూస్) జనగామ జిల్లా కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా నుండి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారి లో రోడ్లు శుక్రవారం కురిసిన కొద్దిపాటి వర్షానికే చెరువుల్లా తలపిస్తున్నాయి. అనేక సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యలు లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేపించినప్పటికీ మళ్లీ అక్కడ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారవుతుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సరిగ్గా లేకపోవడం, దీనికి తోడు చెత్తాచెదారాలతో మోరీలు నిండడం ఇలా అనేక కారణాలతో చిన్న వర్షానికే ప్రధాన రహదారిలో రోడ్లపై భారీగా వర్షం నీరు జమవడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నట్లు ప్రజలతోపాటు ప్రయాణికులు పేర్కొంటున్నారు. అసలే వ్యాపారాలు ఉండటం లేదు అంటే రోడ్లపై భారీగా వర్షం నీరు మోకాళ్ళ లోతులో నిలవడంతో షాపులకు వ్యాపార సంస్థలకు రాకపోకలు పూర్తిగా స్తభించిపో పోతున్నట్లు వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు కోట్లు ఖర్చు పెడుతున్నామని చెప్తున్నారు గానీ ఫలితం మాత్రం శూన్యంగా ఉందంటూ ప్రతి నోట వినిపిస్తుంది. గతంలో అనేకసార్లు సిపిఎం తో పాటు ఇతర పార్టీల నాయకులు ప్రత్యక్షంగా రోడ్లపై దిగి రోడ్లను శుభ్రం చేయడం, రాకపోకలను పునరుద్ధంచడం చేస్తూ కొన్నిసార్లు చెరువులుగా మారిన రోడ్లపై ఆందోళనలు చేస్తూ నిరసనలు కూడా వ్యక్తం చేశారు. అప్పుడు అధికారులతో పాటు అధికార పార్టీ నాయకులు అండర్ డ్రైనేజీ సిస్టం పనులను పకడ్బందీగా నిర్మాణాలు చేస్తామని, ఇలాంటి సమస్యలు పునరావృత్తం కాకుండా చూస్తామని హామీలను గుప్పిచ్చినప్పటికీ పరిస్థితులు మాత్రం చక్కబడట్లేదు. కాబట్టి ఈ విషయంలో ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం



**నకిరేకల్ :** నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అటెండెన్స్ కు నవ్య క్లబ్ వారి సహకారంతో లయన్స్ క్లబ్ నేతృత్వంలో అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది లైన్స్ క్లబ్ నవ్య క్లబ్ అధ్యక్షులు రేపాల సతీష్ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి అల్పాహారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రామ్మోహన్రావు క్లబ్బు కార్యదర్శులు సూర్యచంద్రరావు పద్మజ కోశాధికారి అండెం వెంకటేశం తోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు ఉచితంగా చేశారు ఈ సందర్భంగా నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు వందమందికి పైగా పులిహోర ప్యాకెట్లను అందజేశారు

# హెల్త్ క్యాంపులో పారిశుద్ధ్య కార్మికులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ

**నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు . నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాల్గొన్న వారికి సుమారు వందమందికి పైగా పులిహోర ప్యాకెట్లను అందజేశారు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పన్నాల రాఘవరెడ్డి ట్రస్ట్ చైర్మన్ రామ్మోహన్ రావు క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు కోశాధికారి అండె %శీ% వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం



విలపిస్తుంది.

**ఆదుకునే వారికోసం ఎదురుచూస్తుంది.**

**నకిరేకల్ :** ఇరువురు దంపతులు ఉదయం సాయంత్రం ఇడ్లీ బండి వేస్తే కానీ రోజుకు 500 రూపాయలు మిగిలివు, ఈ వృద్ధాప్య సమయంలో వారికి ఆసరుగా ఉంటాడనుకుంటున్న ఒక్కగాని ఒక కొడుకు మతిస్థిమితం సరిగా లేక వృద్ధ దంపతులకు భారంగా మారాడు కష్టం చేసుకుంటూ బతుకు బండిని లాగుతున్న ఈ వృద్ధ దంపతులకు విధి వంకర చూపు చూడడం వలన భార్య దుర్గమ్మకు పెరాల్సిసి వచ్చి మంచాన పడింది గత ఏడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన తన భార్యకు మతిస్థిమితం లేని కొడుకుకు తానే అన్ని అయి సేవలు చేస్తూ పూట గడవడం కోసం ఇడ్లీ బండిని నడుపుతున్న సత్తయ్య కు తీరని కష్టం వచ్చింది. ఆదుకునే వారు లేక ఆపన్న హస్తం కోసం ఆ కుటుంబం ఎదురుచూస్తుంది భార్య కొడుకుకు ఆరోగ్యం బాగోలేక ఎవరి వద్ద చేయి చాచకుండా బతుకుతున్న సత్తయ్యకు ఇప్పుడు కిడ్నీలు పాడవడంతో బతుకు జీవుడా అంటూ ఇంటికి పరిమితమయ్యాడు. ల ప్రతిరోజు జీవనాధారమైన ఇడ్లీ వండిని నడిపించలేక, తన భార్య కొడుకుకు మందులు ఇప్పించడానికి కష్టపడుతున్న తరుణంలో సత్తయ్య ఆరోగ్యం కూడా చెడిపోవడంతో కుటుంబమంతా బోరుణ

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణానికి చెందిన సత్తయ్య దుర్గమ్మ ఇరువురు ఇడ్లీ బండి వ్యాపారం చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు లేక లేక పుట్టిన ఒక కొడుకుకు మతిస్థిమితం లేకపోవడంతో అల్లారి ముద్దుగా పెంచుకుంటూ కొడుకుకు సేవలు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్న తరుణంలో ఏడేళ్ల క్రితం సత్తయ్య భార్య దుర్గమ్మకు పక్షవాతం చెడిపోవడంతో ఆమె ఇంటి వద్ద ఉండిపోయింది. ఇది ఇలా ఉండగా సత్తయ్య ఆరోగ్యం కూడా బాగో లకపోవడంతో ఖమ్మం ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా పిడుగు లాంటి వార్త డాక్టర్ చెప్పడంతో నెత్తిపై పిడుగునా పిడుగు పడినంత పనేని సత్తయ్యకు రెండు కిడ్నీలు చెడిపోయాయని ఇక పోయిన దయాలసిస్ వారానికి రెండుసార్లు చేయాలి అని డాక్టర్ చెప్పడంతో వైద్యానికి డబ్బులు లేక ఎవరికి చెప్పాలో అర్థం కాక బరువెక్కిన హృదయంతో సత్తయ్య ఆసంపత్క నుండి ఇంటికి వచ్చాడు ప్రస్తుతం ఆ ఇంట్లో విషాదం నిండుకుంది ఆపన్న హస్తం కోసం ఆ కుటుంబమంతా ఎదురుచూస్తుంది దాతలు దయ తలచి వారి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తమ వంతు సహాయం చేయవలసిందిగా సత్తయ్య దుర్గమ్మ కోరుకుంటున్నారు.

